# <u>స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.01-12-2017 శుక్రవారం సాయంత్రం గం.04.30 ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, విజయవాడ, తేది: 28-11-2017.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎజెండా</u>

1/370 - ది.08-11-2017 బుధవారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/371- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **జక్కంపూడి కమర్షియల్ కాంప్లెక్సు** నందు 161 చదరపు అడుగుల విస్తీర్ణము గల 16 షాపులను నూతనముగా నిర్మించటమైనది. షాపు నెం.2, 6, 8, 13, 14లకు మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు కేటాయించుటకు టెండర్లను ఆహ్వానించుటకు ది.26-09-2017న ఈనాడు దినపత్రిక సిటి ఎడిషన్‌లో టెండరు నోటీసును ప్రచురించడమైనది. సదరు పత్రికా ప్రకటన ప్రకారము ది.13-10-2017న నగరపాలక సంస్థ సర్కిల్-2 కార్యాలయము నందలి ఎస్టేట్ సెక్షను నందు టెండరు-కమ్-బహిరంగ వేలము నిర్వహించుట జరిగినది.

జక్కంపూడి కమర్షియల్ కాంప్లెక్సు నందలి షాపు నెం.2, 6, 8, 13, 14లకు మాత్రమే సింగిల్ టెండర్లు దాఖలు చేయగా, టెండరు-కమ్-బహిరంగ వేలము నిర్వహించబడినది, సదరు షాపులకు దాఖలు చేయబడిన సింగిల్ టెండరు వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలియజేయటమైనది.

| వ. నెం. | షాపు నెం. | టెండరుదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన కనీస గుడ్‌విల్ రూ. | సీల్డు టెండరులో కోట్ చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫరు చేసిన మొత్తము రూ. | చెల్లించిన ధరావత్తు (E.M.D) రూ. | నెలసరి అద్దె రూ. |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1 | 2 | ఊటుకూరు విజయలక్ష్మి | 2,46,974 | 2,46,974 | **<u>2,47,300</u>** | 61,745 | 1,000/- |
| 2 | 6 (S.C) | కె.స్పర్జన్ బాబు | 2,46,974 | **<u>2,48,474</u>** | -- | 61,745 | 400/- (SC Category) |
| 3 | 8 | షేక్ షకీల | 2,46,974 | 2,47,300 | **<u>2,47,974</u>** | 61,745 | 1,000/- |
| 4 | 13 | యన్.రఘునాథ్‌బాబు | 2,46,974 | 2,46,974 | **<u>2,47,000</u>** | 61,745 | 1,000/- |
| 5 | 14 | యన్.శివరాఘువ సుబ్రహ్మణ్యం | 2,46,974 | 2,46,974 | 2,47,800 | 61,745 | 1,000/- |

సదరు టెండరు ప్రక్రియలో షాపు నెం.2నకు శ్రీమతి ఊటుకూరు విజయలక్ష్మి గారు, షాపు నెం.6 (S.C.category)కు శ్రీ కె.స్పర్జన్ బాబు గారికి, షాపు నెం.8నకు శ్రీమతి షేక్ షకీలా గారు, షాపు నెం.13నకు శ్రీయన్.రఘునాథ్‌బాబు గారు మరియు షాపు నెం.14నకు శ్రీయన్.శివరాఘువ సుబ్రహ్మణ్యం గారు హెచ్చు మొత్తము గుడ్‌విల్ ఆఫరు చేసినందున జక్కంపూడి కమర్షియల్ కాంప్లెక్సు నందలి షాపు నెం.2, 6, 8, 13 & 14 లకు పైన తెలిపిన వారి పేర్లున టెండర్లను ఆమోదించిన యెడల, సదరు టెండరుదారుల నుండి

బ్యాలెన్సు గుడ్‌విల్ మరియు 6 నెలల అద్దెను సెక్యూరిటీ డిపాజిట్‌ను వసూలు చేసిన తదుపరి నెలసరి అద్దె మరియు అమలులో ఉన్న రేట్ల ప్రకారము GST తో కలిపి చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N1-136204/2017)
(స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.334, తేది: 08-11-2017 నందు వాయిదా వేయడమైనది)

3/372- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన బసవ అప్పలస్వామి మునిసిపల్ కార్పోరేషన్ ఎలిమెంటరీ స్కూలు నందలి ఒక రూమ్‌ను 'జిమ్' గా ఏర్పాటుచేసి నెలసరి అద్దె రూ.699/- లు చొప్పున ఒక సంవత్సరమునకు "కృష్ణా బాడీ బిల్డర్స్" కోచ్ శ్రీ యస్. కృష్ణ గారికి స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.1031 ద్వారా లీజుకు కేటాయించుటకు ఆమోదించినారు. ఆ ప్రకారము సదరు లీజును ది.01-04-2001 నుండి ది.31-03-2002 వరకు పైన తెలియజేయబడిన లీజుదారునకు లీజు కేటాయించు ఉత్తర్వులు జారీచేయుటమైనది.

తదుపరి ప్రతి మూడు సంవత్సరములకు నెలసరి అద్దెపై 33 1/3% పెంచి లీజు పొడిగించటమైనది. సదరు లీజునకు అద్దె రూ.2,209/-లపై 33 1/3% పెంచి రూ.2,945/-లుగా అద్దె నిర్ణయించి ది.01-04-2014 నుండి ది.31-03-2017 వరకు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.257, తేది.26-11-2015 ద్వారా లీజు పొడిగించినారు. సదరు లీజుపై అద్దె బకాయిలు చెల్లించవలసినదిగా లీజుదారునకు నోటీసు జారీచేసిన తదుపరి అద్దె బకాయిలు రూ.63,993/-లను చలానా నెం.30069678 తేది.10-10-2017 ద్వారా చెల్లించినారు.

ఇందుపై, బసవ అప్పలస్వామి మునిసిపల్ కార్పోరేషన్ ఎలిమెంటరీ స్కూలు నందు గల జిమ్ లీజును "కృష్ణా బాడీ బిల్డర్స్" కోచ్ శ్రీ యస్. కృష్ణ గారికి ప్రస్తుత అద్దె రూ.2,945/- లపై 33 1/3% పెంచి రూ.3,927/-లుగా అద్దె నిర్ణయించి, సదరు అద్దెపై GST @ 18%తో కలిపి ప్రతి నెల చెల్లించు పద్ధతిపై ది.01-04-2017 నుండి ది.31-03-2020 వరకు మూడు సంవత్సరముల కాలమునకు లీజు పొడిగించు విషయమై నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.N5-293/2005)

4/373- పట్టణ ప్రణాళికా విభాగము నందు 1 టౌన్ మరియు 2 టౌన్ ఏరియాలకు రెండు ఎంక్రోచ్‌మెంట్ వ్యానులు రోడ్ల వైడనింగ్ పనులు / జంక్షన్ అభివృద్ధి పనులు సందర్భముగా రోడ్లను ఆక్రమించి, అక్రమ ఆక్రమణలను నిర్మించిన భవనముల స్లాబులను తొలగించుట, బ్యానర్లు, పోస్టర్లు ఫ్లెక్సీలు, పుష్ కార్టులు వగైరాలు తొలగించుటకు సంబంధించిన పనిని నిర్వర్తించుటకు కలవు. సదరు వ్యానుపై పనిచేయు సిబ్బందిని 1. బంగారు తల్లి మదర్ థెరిస్సా సొసైటీ (రిజిష్టర్డు నెంబర్: 134/12) వారు మరియు 2. ఉమా మహిళా డ్వాక్రా గ్రూపు 77-94 -12, రాధానగర్, పాయకాపురం, విజయవాడ-15 అను పేర్లు గల రెండు గ్రూపుల వారికి ఆగష్టు 2016 నుండి జూలై 2017 వరకు అనుమతి మంజూరు కాబడి పనిని అప్పగించగా ఎటువంటి ఆటంకము లేక పనిని నిర్వర్తించుట జరిగినది. సదరు రెండు గ్రూపులకు వర్కు కాంట్రాక్టును అనగా ఒక్కొక్క వ్యానుపై 15 మంది సభ్యులు చొప్పున 2 వ్యానులకు కలిపి మొత్తం 30 మంది సభ్యులు తల ఒక్కింటికి రోజుకు రూ.300/-లు చొప్పున (300 x 30 = Rs.9,000 x 30 x 1 నెలకి = రూ.2,70,000/-) నెల

ఒక్కింటికి ఒక్కొక్క గ్రూపునకు రూ.1,35,000/-లు చొప్పున రెండు గ్రూపులకు నెలకు మొత్తము వ్యయము రూ.2,70,000/-లు చొప్పున అగును.

ప్రస్తుతము ఇంకనూ రోడ్డు వైడనింగ్‌లు అనగా హెచ్.టి. లైను రోడ్డు, మహానాడు రోడ్డు, వై.వి. రావు రోడ్డు, ఎన్.టి.ఆర్. జంక్షన్, స్ట్రాం వాటర్ డ్రైన్ నిర్మాణములో వున్న రోడ్లు మరియు ఆర్.ఆర్. గార్డెన్స్ రోడ్డు, పి.వి.పి. రోడ్డు వైడనింగ్‌లు చేయుటలో భాగంగా వున్న ఆక్రమణలను తొలగించుటకు రెండు గ్రూపుల వారి సేవలు మరియొక 5 నెలల కాలముపాటు అవసరమై వున్నది. అనగా ది.01-08-2017 నుండి ది.31-12-2017 వరకు పై రెండు గ్రూపుల వారి సేవలు ఒక్కొక్క వ్యానుపై 15 మంది సభ్యులు చొప్పున 2 వ్యానులకు కలిపి మొత్తం 30 మంది సభ్యులు తల ఒక్కింటికి రోజుకు రూ.300/-లు చొప్పున (300 x 30 = Rs.9,000 x 30 x 1 నెలకి = రూ.2,70,000/-) నెల ఒక్కింటికి ఒక్కొక్క గ్రూపునకు రూ.1,35,000/-లు చొప్పున రెండు గ్రూపులకు నెలకు మొత్తము వ్యయము రూ.2,70,000/-లు చొప్పున మరియు వారికి నిర్దేశించిన షరతులకు లోబడి అనుమతి మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి2-144689/2015)

5/374- విజయవాడ నగర పరిధిలో గల పటమట NTR సర్కిల్ జంక్షన్ నుండి పంట కాలువ రోడ్డు మాస్టర్ ప్లాన్ ననుసరించి వెడల్పు చేయుటకు అవసరమైన ఇళ్ళ నిర్మాణాలు తొలగించుటకు ఎస్టిమేషన్ వేయుటకు ప్రతిపాదిత ఇంజనీరింగ్ శాఖకు పంపగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్ & బి) డివిజన్, విజయవాడ వారు లెటరు నెం.4636/AT02/NTR Circle/V.S./2017, ది.15-07-2017 ద్వారా ఈ క్రింది తెలిపిన 5 నిర్మాణాలు తొలగించుటకు వాటి నిర్మాణాల విలువను మధింపుచేసి పంపియున్నారు.

| వ. నెం. | పేరు | అడ్రస్ | ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ & బి) వారు నిర్ణయించిన స్ట్రక్చరల్ కాంపెన్సేషన్ (రూపాయలు) | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1 | శ్రీ టి.ఉమామహేశ్వర రావు, తండ్రి: సాంబశివరావు | 58-1-2, 58-1-2, R.S.No.115/C1 | 2,85,811 | |
| 2 | శ్రీ గాదె పద్మనాభం, తండ్రి: ప్రభాకర గుప్తా | 59A-15-34, R.S.No.117/2A | 1,04,809 | |
| 3 | శ్రీ కొల్లి శశి వర్మ, తండ్రి: రామకుమార్ వర్మ | 59A-15-35, R.S.No.117/2A | 1,65,632 | |
| 4 | శ్రీ బెజవాడ వెంకట రామ సుబ్బారావు, తండ్రి: వెంకటేశ్వర్లు | 59A-15-36, R.S.No.117/2A | 1,88,563 | |
| 5 | శ్రీమతి కొత్తపల్లి పద్మజ, భర్త: నానారావు | 58-2-26A, R.S.No.115/1C | 2,57,224 | |
| | **మొత్తము :** | | **10,02,039** | |

పైన తెలిపిన నిర్మాణాలను తొలగించిన వాటికి ఎస్టిమేషన్ ప్రతిపాదిత ఇంజనీరింగ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ & బి) డివిజన్, విజయవాడ వారు లెటరు

నెం.4636/AT02/NTR Circle/V.S./2017, ది.15-07-2017 ద్వారా ఎస్టిమేషన్ నిర్ణయించబడటమైనది.

కావున, సదరు మొత్తము రూ.10,02,039/-లు నష్ట పరిహారము చెల్లించుటకుగాను నిధులు మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారిని కోరుతూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి2-124116/2017)

6/375- విజయవాడ నగరపాలక సంస్థ యు.సి.డి విభాగం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి రూపకల్పనలో భాగంగా దళిత స్వావలంబన కామన్ ఇంట్రస్ట్ గ్రూప్ (CIG) సభ్యులయిన శ్రీ డి.సువర్ణరాజు మరియు 4 గురు ఇతరులకు ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పోరేషన్ స్టేడియం కాంప్లెక్స్ ప్రక్కన ప్లింత్ ఏరియా 320 Sq.fts. తో నిర్మించబడిన షాపును SC కేటగిరి క్రింద కేటాయించుచూ సదరు షాపుకు గుడ్‌విల్ రూ.4,78,260/-లుగా మరియు నెలవారీ అద్దె రూ.800/-లు ఖరారు చేయుచూ అనుమతి కొరకు స్థాయీ సంఘం వారి ముందు ఉంచిన ఆఫీసు సూచనపై స్థాయీ సంఘం వారి తీర్మానం నెం.513, తేది.10-03-2017 ద్వారా టెండరు ప్రక్రియ ద్వారా షెడ్యూలు కులాల వారికి కేటాయించవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

తీర్మానము ననుసరించి టెండరు ప్రక్రియ ద్వారా సదరు షాపు కేటాయింపు నిమిత్తము సంబంధిత ఫైల్‌ను ఎస్టేట్ విభాగము వారికి పంపగా వారు S.C. కేటగిరికి చెందిన కామన్ ఇంట్రస్ట్ గ్రూపుల వివరములు వారి వద్ద లేవని తెలియచేయుచూ తిరిగి యు.సి.డి. విభాగము వారికి పంపడమైనది.

ఇంతలో స్థాయీ సంఘం లోని ఆరుగురు సభ్యులు సదరు షాపు కేటాయింపు నిమిత్తం స్థాయీ సంఘం చేసిన తీర్మానం నెం.513, తేది.10-03-2017ను పున:పరిశీలనార్ధం మరల స్థాయీ సంఘం ముందు ఉంచవలసినదిగా కోరియున్నారు.

స్థాయీ సంఘం బైలా 58 ప్రకారం ఒకసారి తీర్మానించిన ప్రతిపాదనను పున:పరిశీలన నిమిత్తం 3 నెలల కాలం లోపు సదరు తీర్మానంపై ఎటువంటి చర్యలు గైకొనక 3 నెలల కాలపరిమితి తదుపరి రెండింట మూడొంతుల మెజారిటీ సభ్యుల ఆమోదంతో పున:పరిశీలనార్ధం ఉంచవచ్చును.

అందుపై స్థాయీ సంఘం తీర్మానం నెం.513, తేది.10-03-2017నుచేసి 3 నెలల కాలపరిమితి దాటి యున్నది. మరియు 2/3rd మెజారిటీ సభ్యులు సదరు తీర్మానమును పున:పరిశీలన కొరకు కోరియున్నందున స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.U3-152314/2016)

7/376- శ్రీ సి.హెచ్. శివరామిరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ గారు తన అర్జీ నందు వారు ది.21-10-2016 నుండి ది.02-05-2017 వరకు "CAD Acute Inferior Myocardial Infarction" వైద్యము నిమిత్తము హార్ట్ కేర్ సెంటర్, విజయవాడ నందు అవుట్ పేషంటుగా చికిత్స చేయించుకున్నట్లు తెలియపరుచుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.7,749/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధించిన బిల్లులను జతపరిచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంటు, ప్రభుత్వ జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా, వారు వారి యొక్క లేఖ Rc.No.776/MR/G6II/17, తేది: 28-10-2017 నందు శ్రీ సి.హెచ్.శివరామిరెడ్డి,

జూనియర్ అసిస్టెంట్‌కు మెడికల్ ఖర్చుల క్రింద రూ.7,749/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 ననుసరించి సిఫార్సు చేసినారు.

కావున, ది సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.7,749/-లను (ఏడు వేల ఏడు వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ సి.హెచ్. శివరామిరెడ్డి, జూనియర్ అసిస్టెంట్‌కు చెల్లించుటకుగాను స్టాండింగ్ కమిటీ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C24-118280/2017)

8/377- శ్రీ కె.శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ గారు తన అర్జీ నందు వారు ది.10-12-2016 నుండి ది.12-12-2016 వరకు "Chronic Osteomyelitis left femur" వైద్యము నిమిత్తము యమ్.జె. నాయుడు, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, విజయవాడ నందు చికిత్స చేయించుకున్నట్లు తెలియపరుచుచూ సదరు వైద్యము నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.32,038/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధించిన బిల్లులను జతపరిచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంటు, ప్రభుత్వ జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా, వారు వారి యొక్క లేఖ Rc.No.632/MR/G6II/17, తేది: 27-10-2017 నందు శ్రీ కె.శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్‌కు మెడికల్ ఖర్చుల క్రింద రూ.26,700/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 ననుసరించి సిఫార్సు చేసినారు.

కావున, ది సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.26,700/-లను (ఇరవై ఆరు వేల ఏడు వందల రూపాయలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ కె.శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్‌కు చెల్లించుటకుగాను స్టాండింగ్ కమిటీ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C24-116208/2017)

9/378- శ్రీ జి.వి.మురళీధర రావు, రిటైర్డ్ టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ (PPO No.1915) వారు తన అర్జీ నందు తను ది.06-02-2017న "Crdiology ailments" నిమిత్తం కేర్ హాస్పిటల్, హైదరాబాద్ నందు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపరుచుచూ, సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.8,460/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తం సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.625/MR/G6II/17, dt.25-10-2017 నందు శ్రీ జి.వి.మురళీధర రావు, రిటైర్డ్ టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.8,460/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్స్ రూల్సు 1972 రీడ్ విత్ G.O.Ms.No.74, HM&FW (K1) డిపార్టుమెంటు, తేది: 15-3-2005 ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫార్సు చేసిన మొత్తము రూ.8,460/-లను (ఎనిమిది వేల నాలుగు వందల అరవై రూపాయిలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ జి.వి.మురళీధర రావు, రిటైర్డ్ టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C11-117032/2017 ; E.No.157448/2017)

10/379- శ్రీ ఎ.హనుమంతరావు, రిటైర్డు టౌన్ ప్లానింగ్ ఆఫీసరు (PPO No.2361) వారు తన అర్జీ నందు తను ది.22-03-2017న "CAD USA TMT+VE NST Good Lv Function" కు కామినేని హాస్పటల్స్, విజయవాడ నందు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపరుచుచూ, సదరు వైద్యం నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.12,422/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తం సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.896/MR/G6II/17, dt.28-10-2017 నందు శ్రీ ఎ.హనుమంతరావు, రిటైర్డు టౌన్ ప్లానింగ్ ఆఫీసరు, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.11,000/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ G.O.Ms.No.74 HM&FW(K1) Dept., dt.15-03-2005ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫార్సు చేసిన మొత్తము రూ.11,000/-లను (పదకొండు వేల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ ఎ.హనుమంతరావు, రిటైర్డు టౌన్ ప్లానింగ్ ఆఫీసరు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C11-117960/2017) ; (E.No.158347/2017)

11/380- శ్రీమతి యమ్.విజయకుమారి, ఫ్యామిలీ పెన్షనరు (PPO No.3124) వారు తన అర్జీ నందు తను ది.29-05-2017 నుండి ది.31-05-2017 వరకు "Atherosclerotic Heart Disease, Old Infero Posterior Wall MI. Fair LV Systolic Function" నిమిత్తము ఆంధ్ర హాస్పటల్, విజయవాడ నందు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపరుచుచూ సదరు వైద్యం నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.13,471/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తం సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.1086/MR/G7/17, dt. -10-2017 నందు శ్రీమతి యమ్.విజయకుమారి, ఫ్యామిలీ పెన్షనరు, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.11,604/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ G.O.Ms.No.74 HM&FW(K1) Dept., dt.15-03-2005ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫార్సు చేసిన మొత్తము రూ.11,604/-లను (పదకొండు వేల ఆరు వందల నాలుగు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీమతి యమ్.విజయకుమారి, ఫ్యామిలీ పెన్షనరు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C11-122160/2017) ; (E.No.162905/2017)

12/381- శ్రీ కె. మైఖేల్, రిటైర్డు బిల్ కలెక్టరు (PPO No.3193) వారు తన అర్జీ నందు తను ది.12-12-2016 నుండి ది.21-02-2017 వరకు "K/C/o CAD DM HTN" నిమిత్తము ఆంధ్ర హాస్పటల్, విజయవాడ నందు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపరుచుచూ సదరు వైద్యం నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.5,555/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తం సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.629/MR/G6II/17, dt.28-10-2017 నందు శ్రీ కె.మైఖేల్, రిటైర్డు బిల్ కలెక్టరు, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.5,555/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ G.O.Ms.No.74 HM&FW(K1) Dept., dt.15-03-2005ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫార్సు చేసిన మొత్తము రూ.5,555/-లను (ఐదు వేల ఐదు వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ కె.మైఖేల్, రిటైర్డు బిల్ కలెక్టరు విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C11-113806/2017) ; (E.No.154107)

13/382-ది.31-07-2017న వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ జె.డి.యన్.శాస్త్రి, బిల్లు కలెక్టరు, కోడ్ నెం.1950 గారికి, జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004784/SP/P-2/2017-18, తేది.31-10-2017 నందు, 2015 PRC ప్రాతిపదికన ఈ క్రింద తెలిపిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.20,135/-లు చొప్పున ది.01-08-2017 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.7,86,324/-లు, ఒకే మొత్తముగాను,
3) అసాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.20,135/-లు చొప్పున, పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 5 సంవత్సరముల తరువాత, లేదా ది.03-07-2022 వరకు, ఇందు ఏది ముందయితే అప్పటివరకు ఆ తదుపరి సాధారణ కుటుంబ పింఛను ది.04-07-2022 నుండి నెలకు రూ.12,081/-లు చొప్పున శ్రీ జె.డి.యన్.శాస్త్రి, రిటైర్డు బిల్లు

కలెక్టరు గారి భార్య అయిన శ్రీమతి జె.లక్ష్మి సుజాత గారికి కుటుంబ పింఛను మంజూరు చేయవలసిన సందర్భం ఏర్పడినప్పుడు చెల్లించబడును.

కావున, సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ జె.డి.యన్.శాస్త్రి, రిటైర్డు బిల్లు కలెక్టరు గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.C11-121836/2017) ; (E.No.235806/2017)

14/383- ది.31-07-2017న వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ బి.షరీఫ్, పైప్ లైన్ ఫిట్టర్, కోడ్ నెం.1616 గారికి, జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004787/ SP/P-2/2017-18, తేది.31-10-2017 నందు, 2015 PRC ప్రాతిపదికన ఈ క్రింద తెలిపిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.20,690/-లు చొప్పున ది.01-08-2017 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.8,00,000/-లు, ఒకే మొత్తముగాను,
3) అసాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.20,690/-లు చొప్పున, పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 5 సంవత్సరముల తరువాత, లేదా ది.05-07-2022 వరకు, ఇందు ఏది ముందయితే అప్పటివరకు ఆ తదుపరి సాధారణ కుటుంబ పింఛను ది.06-07-2022 నుండి నెలకు రూ.12,414/-లు చొప్పున శ్రీ బి.షరీఫ్, రిటైర్డు పైప్ లైన్ ఫిట్టర్ గారి భార్య అయిన శ్రీమతి ఖుద్దుసియ బేగం (Smt. KHUDDUSIYA BEGUM) గారికి కుటుంబ పింఛను మంజూరు చేయవలసిన సందర్భం ఏర్పడినప్పుడు చెల్లించబడును.

కావున, సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ బి.షరీఫ్, రిటైర్డు పైప్ లైన్ ఫిట్టర్ గారికి మంజూరు చేయుటకు గాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.C11-127058/2017) ; (E.No.233746/2017)

15/384- ది.31-07-2017న వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ డి.స్టీఫెన్ బాబు, ట్యాప్ ఇన్స్పెక్టర్, కోడ్ నెం.1603 గారికి, జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/ 004786/SP/P-2/2017-18, తేది.31-10-2017 నందు, 2015 PRC ప్రాతిపదికన ఈ క్రింద తెలిపిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.21,840/-లు చొప్పున ది.01-08-2017 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.8,00,000/-లు, ఒకే మొత్తముగాను,
3) శ్రీ డి.స్టీఫెన్ బాబు గారి భార్య గారు, వారు, పదవీ విరమణ పొందునాటికే మరణించినట్టుగా మరియు 25 సంవత్సరముల లోపు గల సంతానము / కుటుంబ పింఛను పొందుటకు అర్హత గల సంతానము ఎవ్వరూ లేరని, తన పదవీ విరమణ పింఛను ప్రతిపాదనలందు స్వయముగా ధృవీకరించినందున

కుటుంబ పింఛను చెల్లించుటకు (మంజూరు చేయుటకు) అర్హత / అవకాశము లేదు.

కావున, సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ డి.స్టీఫెన్ బాబు, రిటైర్డు ట్యాప్ ఇన్స్పెక్టర్ గారికి మంజూరు చేయుటకు గాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.C11-127419/2017) ; (E.No.233764/2017)

16/385- ది.31-07-2017న వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ బి.సంజీవరావు, వైర్ మేన్, కోడ్ నెం.1694 గారికి, జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004785/ SP/P-2/2017-18, తేది.31-10-2017 నందు, 2015 PRC ప్రాతిపదికన ఈ క్రింద తెలిపిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.29,945/-లు చొప్పున ది.01-08-2017 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.8,00,000/-లు, ఒకే మొత్తముగాను,
3) అసాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.29,945/-లు చొప్పున, పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 5 సంవత్సరముల తరువాత, లేదా ది.13-07-2022 వరకు, ఇందు ఏది ముందయితే అప్పటివరకు ఆ తదుపరి సాధారణ కుటుంబ పింఛను ది.14-07-2022 నుండి నెలకు రూ.17,967/-లు చొప్పున శ్రీ బి.సంజీవరావు, రిటైర్డు వైర్ మేన్ గారి భార్య అయిన శ్రీమతి బి.కుమారి గారికి కుటుంబ పింఛను మంజూరు చేయవలసిన సందర్భం ఏర్పడినప్పుడు చెల్లించబడును.

కావున, సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ బి.సంజీవరావు, రిటైర్డు వైర్మేన్ గారికి మంజూరు చేయుటకు గాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.C11-12656/2017) ; (E.No.233731/2017)

17/386- ది.29-04-2017న మరణించిన శ్రీ పి.జలంధర్, రోడ్డు గ్యాంగ్ మజ్దూరు, కోడ్ నెం.1727 గారి భార్య అయిన శ్రీమతి పి.రాజమ్మకు కుటుంబ పింఛను మరియు మరణ పారితోషికము నందు 1వ భాగమును మరియు వారి కుమారుడైన శ్రీ పి.నాగరాజుకు మరణ పారితోషికము నందు 2వ భాగములను, జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారు వారి రెండు లేఖల నెం.SA.No.MC/004783/FP/P2/2017-18, తేది.31-10-2017 నందు ఈ క్రింద తెలిపిన విధముగా 2015 PRC ప్రాతిపదికన మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) కుటుంబ పింఛను నెలకు రూ.19,065/-లు చొప్పున ది.30-04-2017 నుండి,
2) అసాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.19,065/-లు చొప్పున శ్రీ పి.జలంధర్, రోడ్డు గ్యాంగ్ మజ్దూరు గారు మరణించిన మరుసటి తేదీ నుండి అనగా ది.30-04-2017 నుండి 7 సంవత్సరములు దాటిన తరువాత లేదా ది.28-04-2024 వరకు, ఆ తదుపరి ది.29-04-2024 నుండి

సాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.11,439/-లు చొప్పున శ్రీమతి పి.రాజమ్మ గారికి చెల్లించవచ్చును.

3) (A) మరణ పారితోషికము నందు 1వ భాగమును ది.29-04-2017న మరణించిన శ్రీ పి.జలంధర్, రోడ్డు గ్యాంగ్ మజ్దూర్ గారి భార్య అయిన శ్రీమతి పి.రాజమ్మ గారికి రూ.3,72,265/-లు ఒకే మొత్తముగాను,

(B) మరియు లేటు శ్రీ పి.జలంధర్, రోడ్డు గ్యాంగ్ మజ్దూరు గారి కుమారుడైన శ్రీ పి.నాగరాజు గారికి మరణ పారితోషికము నందు 2వ భాగమును రూ.3,72,265/-లు ఒకే మొత్తము గాను,

(ఇద్దరికీ సిఫార్సు చేయబడిన మరణ పారితోషికము మొత్తము రూ.7,44,530/-లు)

కావున, సదరు కుటుంబ పింఛను లాభములు శ్రీ పి.జలంధర్, మరణించిన రోడ్డు గ్యాంగ్ మజ్దూరు గారి భార్య శ్రీమతి పి.రాజమ్మకు మరియు వారి కుమారుడైన శ్రీ పి.నాగరాజుకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.C11-130140/2017) ; (E.No.233772/2017)

18/387- G.O.Ms.No.191 MA&UD (D1 Department), తేది.31-08-2015 ప్రకారం ది.30-04-2017న 60 సంవత్సరముల వయోపరిమితి కారణముగా, పదవీ విరమణ చేసిన శ్రీ యస్.సూర్యకుమార్, బిల్లు కలెక్టరు, కోడ్ నెం.4030 గారికి గవర్నమెంటు వారి ఉత్తర్వుల సంఖ్య 51, తేది.08-05-2015 గల 2015 PRC ప్రాతిపదికగా జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/SP-004484/P-2/2017-18, తేది: 31-10-2017 నందు ఈ క్రింద తెలిపిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.17,489/-లు చొప్పున ది.01-05-2017 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.7,04,128/-లు ఒకే మొత్తముగాను,
3) అసాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.17,489/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 5 సంవత్సరముల తరువాత, లేదా ది.14-04-2022 వరకు, ఇందు ఏది ముందయితే అప్పటివరకు, ఆ తదుపరి, సాధారణ కుటుంబ పింఛను ది.15-04-2022 నుండి నెలకు రూ.10,821/-లు చొప్పున శ్రీ యస్.సూర్యకుమార్, రిటైర్డు బిల్లు కలెక్టరు గారి భార్య అయిన శ్రీమతి యస్.కృష్ణకుమారి గారికి కుటుంబ పింఛను మంజూరు చేయవలసిన సందర్భం ఏర్పడినప్పుడు చెల్లించబడును.
4) గతములో శ్రీ యస్.సూర్యకుమార్, బిల్లు కలెక్టరు గారు ది.30-04-2015న అప్పటికే అమలులో ఉన్న 58 సంవత్సరముల వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసినారు. వారికి పదవీ విరమణ అనంతరము జిల్లా ఆడిట్ అధికారి గారి లేఖ నెం.SA.No.MC/004484/SP/P-2/2015-16, తేది.04-06-2015 మరియు స్థాయీ సంఘం వారి తీర్మానం నెం.17/143, తేది.30-07-2015ల ప్రకారం, నెలవారీ పింఛనును ఆగష్టు-2015 - ఒక్క నెలకు చెల్లించబడిన పింఛను మొత్తము రూ.14,822/-లు మాత్రమే. మరి ఏ ఇతర పింఛను లాభములను అనగా గ్రాట్యుటీ వగైరాలను చెల్లించబడలేదు.

5) ప్రభుత్వం వారు G.O.Ms.No.191 MA&UD (D1 Department), dt.31-08-2015గా గల ఉత్తర్వుల నందు, విజయవాడ నగరపాలక సంస్థ నందలి అందరి ఉద్యోగుల పదవీ విరమణ వయోపరిమితిని 58 సంవత్సరముల నుండి 60 సంవత్సరముల వయోపరిమితికి పెంపుదల చేసిన కారణముగా శ్రీ యస్.సూర్యకుమార్, బిల్లు కలెక్టరు గారు ది.01-09-2015న తిరిగి విధులలోనికి Rc.C7-141698/2015, తేది.03-10-2015గా గల ఉత్తర్వుల ద్వారా అనుమతించబడినారు. వారికి, 01-సెప్టెంబరు-2015 నుండి పింఛను చెల్లింపును నిలుపుదల చేయటమైనది.
6) ఆ తదుపరి ప్రభుత్వం వారిచే జారీ చేయబడిన Memo No.146561/ D1/2016, తేది.04-07-2016 ప్రకారం 58 సంవత్సరముల వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన మరుసటి తేదీ నుండి ది.31-08-2015 వరకు గల పీరియడుకు, వారికి అర్హత గల శలవుగా మంజూరు చేయబడినది. బిల్లు నెం.498/4/2017, తేది.25-04-2017.
7) కావున, ప్రభుత్వ నిబంధనల ప్రకారం, ఏక కాలములో ఒకే వ్యక్తికి, ఒకే పదవికి సంబంధించి జీతము మరియు పదవీ విరమణ పింఛను లాభములను రెండింటినీ చెల్లించబడవు. ఇందు ఏదో ఒకటి మాత్రమే చెల్లించబడును.
8) కావున, పై తెలిపిన ప్రభుత్వ నిబంధనల ప్రకారం మరియు శ్రీ యస్.సూర్యకుమార్, బిల్లు కలెక్టరు గారు ది.13-10-2017న సమర్పించిన, స్వయం ధృవీకరణ పత్రముల ప్రకారం వారికి 58 సంవత్సరముల వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన సందర్భములో మంజూరు చేయబడి, ఆగష్టు-2015 ఒక్క నెలకు వారికి చెల్లించబడిన పింఛను మొత్తము రూ.14,822/-లు మాత్రమే, 60 సంవత్సరముల వయోపరిమితి కారణముగా, పదవీ విరమణ చేసిన సందర్భంగా మంజూరు చేయబడు పదవీ విరమణ లాభముల నుండి మినహాయింపు చేసి, మిగిలిన మొత్తమును చెల్లించబడును.

కావున, సదరు పదవీ విరమణ పింఛను లాభములను, శ్రీ యస్.సూర్యకుమార్, రిటైర్డు బిల్లు కలెక్టరు గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.C11-118112/2017) ; (E.No.236048/2017)

19/388- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్యా మొదలగు పద్దుల యొక్క ది.06-11-2017 నుండి ది.12-11-2017 వరకు మరియు ది.13-11-2017 నుండి ది.19-11-2017వ తేదీలతో ముగియు కాలములకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘము వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.
[Rc.E.O.A No.1/96(B2)]

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గారికి,
" అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
" అందరు అధికారులకు,
" ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్సు గారికి,
" కమీషనరు గారి టేబులునకు.
" నోటీసు బోర్డునకు.

**ది.01-12-2017 శుక్రవారం సాయంత్రం గం.04.00 లకు జరుగు స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

***

20/389 - భారతదేశ ప్రభుత్వము వారు, వారి నియంత్రణలోని శాఖలలో ది.01-01-2004 నుండి, ఎవరైతే విధులలోనికి క్రొత్తగా నియామకము పొందియున్నారో, వారి నిమిత్తముగా **'కొత్త పింఛను విధానము'** ను రూపొందించి, అమలు చేయుచున్నది.

సదరు విధానమును, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు ది.01-09-2004 నుండి ఎవరైతే విధులలోనికి క్రొత్తగా నియామకము పొందియున్నారో, వారి నిమిత్తముగా "CPS" (Contributory Pension Scheme) ను అమలుచేయుటకు, మార్గదర్శకాలను నిర్దేశించినారు.

సదరు, "CPS" విధానము నందు, ఉద్యోగి తనయొక్క నెలసరి జీత భత్యముల (Pay + DA) నుండి 10%ను, తన వాటాగా చెల్లించవలెను. అంతే సమానమైన మొత్తమును, ప్రభుత్వము వారు, సదరు ఉద్యోగి పేరున ఏర్పాటు చేయబడిన "CPS" ఖాతాకు జమ చేయవలెను.

ఆ విధముగా, ఉద్యోగి పదవీ విరమణ పొందు నాటి వరకు, ఉద్యోగి నుండి, మరియు ప్రభుత్వము నుండి జమ చేయబడిన మొత్తము నుండి, ఉద్యోగి పదవీ విరమణ తదుపరి, "CPS" నిబంధనలకు లోబడి చెల్లించబడుతుంది.

శ్రీ డి.చంద్రశేఖర్ గారు, అదనపు కమీషనర్ (జనరల్) గా, విజయవాడ నగరపాలక సంస్థ నందు, Rc.C1-120159/2009, Dt.21-02-2017గా గల ఉత్తర్వులు ప్రకారము, విధులను నిర్వహించుచున్నారు. వారికి ఫిబ్రవరి, 2017 నుండి వారు విజయవాడ నగరపాలక సంస్థ నుండి స్థానభ్రంశము (Transfer) పొందు నాటి వరకు, నెలసరి వేతనము చెల్లించబడుతుంది.

కావున, వారికి "CPS" వర్తింపచేయుచూ, వారి నెలసరి వేతనము నుండి 10%ను, "CPS" కు ఉద్యోగి వాటాగా మినహాయింపు చేయబడుచున్నది. అంతే సమాన మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ చెల్లించవలసినందున, సదరు మొత్తమును, విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి, సబ్-ట్రెజరీ నందలి CPS No.110040759506 కు చెల్లించుటకు అనుమతి కోరుచూ, స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.C10-145281/2017)

21/390- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్యా మొదలగు పద్దుల యొక్క ది.20-11-2017 నుండి ది.26-11-2017 వరకు గల తేదీతో ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.

[Rc.E.O.A No.1/96(B2)]

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

## పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీమతి ఎ.నాగకుమారి,
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘ ఛైర్మన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

తేది: 05-03-2018

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు - స్థాయీ సంఘ సాధారణ సమావేశములు - తీర్మానములు - పంపుట - గురించి.

***

ది.01-12-2017 శుక్రవారం సాయంత్రం గం.04-00 ని.లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ ఇన్‌ఛార్జి.

నకలు : డిప్యూటీ మేయరు గారికి.
,, : అందరు అధికారులకు.
,, : కమీషనర్ గారి టేబుల్‌నకు.

**ది.01-12-2017 శుక్రవారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన**
**స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/370 | ధృవీకరించడమైనది. |
| 2/371 | అధికారులు తగు సమాచారం ఇవ్వనందున వాయిదా వేయడమైనది. |
| 3/372 | వాయిదా వేయడమైనది. |
| 4/373 | వాయిదా వేయడమైనది. |
| 5/374 | ఆమోదించడమైనది. |
| 6/375 | ఈ అంశముపై ఓటింగు జరిగిన దరిమిలా ఈ క్రింద పేర్కొనబడిన స్థాయీ సంఘ సభ్యులు ఆఫీసు వారి ప్రతిపాదనను సమర్ధించినారు.<br>1) శ్రీ ఆత్కూరి రవికుమార్, స్థాయీ సంఘ సభ్యులు.<br>2) శ్రీ కొణపర్తి వెంకటేశ్వరరావు, స్థాయీ సంఘ సభ్యులు.<br>3) శ్రీ యేదుపాటి రామయ్య, స్థాయీ సంఘ సభ్యులు.<br>4) శ్రీమతి బుగత ఉమామహేశ్వరి, స్థాయీ సంఘ సభ్యులు.<br>ఈ క్రింద పేర్కొనబడిన స్థాయీ సంఘ సభ్యులు ఆఫీసు వారి ప్రతిపాదనను విభేదించినారు.<br>1) శ్రీ కోనేరు శ్రీధర్, స్థాయీ సంఘ ఛైర్మన్ మరియు గౌ. మేయరు.<br>2) శ్రీమతి దేవినేని అపర్ణ, స్థాయీ సంఘ సభ్యులు.<br>3) శ్రీమతి కొత్త రమాదేవి, స్థాయీ సంఘ సభ్యులు.<br>కావున, మెజారిటీ సభ్యులు ఆఫీసు వారి ప్రతిపాదనను సమర్ధించినందున సదరు ప్రతిపాదనను ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 7/376 నుండి 18/387 వరకు | ఆమోదించడమైనది. |
| 19/388 | రికార్డు చేయడమైనది. |
| **అదనపు అంశములు** | |
| 20/389 | ఆమోదించడమైనది. |
| 21/390 | రికార్డు చేయడమైనది. |

ది.01-12-2017 శుక్రవారం సాయంత్రం గం.4-00 లకు స్థాయీ సంఘ సాధారణ సమావేశము జరిగినది. ఈ సమావేశములో మొత్తము 21 అంశములతో కూడిన ఎజెండా చర్చించి ఈ క్రింది పేర్కొన్న విధముగా తీర్మానములు చేయుట జరిగినది:

1/370 (ఒక అంశము) -- ఈ అంశము నందు గత స్థాయీ సంఘ సమావేశపు తీర్మానములను ధృవపరచటమైనది.

2/371 నుండి 4/373 (3 అంశములు) -- వాయిదా వేయడమైనది.

5/374, 7/376 నుండి 18/387 వరకు మరియు 20/389 (14 అంశములు) -- ఆమోదించడమైనది.

6/375 (ఒక అంశము) -- స్థాయీ సంఘం ఛైర్మన్ మరియు గౌ.మేయరు గారు విభేదించి ఆమోదించలేదు.

19/388 మరియు 21/390 (2 అంశములు) -- రికార్డు చేయడమైనది.

సం./- కోనేరు శ్రీధర్,
స్థాయీ సంఘ ఛైర్మన్ మరియు మేయరు,
నగరపాలక సంస్థ, విజయవాడ.

// నకలు //

సెక్రటరీ i/c,
నగరపాలక సంస్థ, విజయవాడ.

ఎజెండాలోని 19/388వ అంశమునకు అనుబంధం:

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యాక్టు లోని సెక్షన్ 193 ననుసరించి ది 6-11-2017 నుండి 12-11-2017 వ తేదితో ముగియు వారాంతపు జమా ఖర్చు వివరములు

| వివరములు | ది.6-11-2017 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | ది.12-11-2017 నాటికి అంత్యనిల్వలు |
|---|---|---|---|---|---|
| | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) |
| **1) జనరల్ ఫండ్స్** | | | | | |
| a) జనరల్ ఫండ్స్ - | 5,90,47,630 | **1,13,95,957** | 7,04,43,587 | **4,63,21,062** | 2,41,22,525 |
| b) పి.యఫ్ అక్కౌంటు (PF Account) | 8,94,21,273 | | 8,94,21,273 | | 8,94,21,273 |
| 2) 13వ ఆర్థిక సంఘము (13th Finance) | 3,03,80,683 | | 3,03,80,683 | | 3,03,80,683 |
| 3) 14వ ఆర్థిక సంఘము (14th Finance) | 109,98,16,081 | | 109,98,16,081 | | 109,98,16,081 |
| **4) ఇతర ఫండ్లు** | | | | | |
| **1)** జక్కంపూడి లే అవుట్ (Jakkampudi layout) | 90,021 | | 90,021 | | 90,021 |
| **2)** జె.యన్.యన్.యు.ఆర్.యం. (JNNURM) | 54,90,501 | | 54,90,501 | | 54,90,501 |
| **3)** యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P Grants) | 5,00,925 | | 5,00,925 | | 5,00,925 |
| **4)** ఎస్.జె.ఎస్.ఆర్ వై. ఫండ్స్ (SJSRY) | 2,97,39,313 | | 2,97,39,313 | | 2,97,39,313 |
| **5)** రే (RAY) | 1,61,88,565 | | 1,61,88,565 | | 1,61,88,565 |
| **6)** ఎ సి డి పి/ఎస్.డి.ఎఫ్ (ACDP / SDF) | 67,44,219 | | 67,44,219 | 12,46,812 | 54,97,407 |
| **7)** రోడ్లు గ్రాంట్ (Road Grant) | 5,05,00,923 | | 5,05,00,923 | 1,65,80,585 | 3,39,20,338 |
| **8)** స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) | 2,45,17,791 | | 2,45,17,791 | | 2,45,17,791 |
| **9)** లబ్దిదారుల వాటా (జెఎన్ఎన్యుఆర్యం) (JNNURM) | 4,03,34,268 | | 4,03,34,268 | | 4,03,34,268 |
| **10)** జాతీయపట్టణ జీవనోపాది పథకము(NULM) | 1,21,34,411 | | 1,21,34,411 | | 1,21,34,411 |
| **11)** జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 3,16,809 | | 3,16,809 | | 3,16,809 |

| విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యాక్టు లోని సెక్షన్ 193 ననుసరించి ది 06-11-17-2017 నుండి 12-11-2017 వ తేదితో ముగియు వారాంతపు జమా ఖర్చు వివరములు | | | | | |
|---|---|---|---|---|---|
| వివరములు | ది.06-11-2017 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | ది.12-11-2017 నాటికి అంత్యనిల్వలు |
| | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) |
| 12) సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | | 31,313 | | 31,313 |
| 13) ఉడా కాలనీ పనులు (UDA Colony Works) | 12,27,000 | | 12,27,000 | | 12,27,000 |
| 14) ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 5,78,39,761 | | 5,78,39,761 | | 5,78,39,761 |
| 15) సి.ఆర్.డి.ఎ. ఫండ్స్ (CRDA Funds) | 1,38,84,603 | | 1,38,84,603 | | 1,38,84,603 |
| 16) కనకదుర్గా ఫ్లైఓవర్ నిర్మాణములోనష్టపోయిన వారికి నష్టపరిహారము | 86,26,795 | | 86,26,795 | | 86,26,795 |
| 17) కనకదుర్గా ఫ్లైఓవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్‌ల అభివృద్ధి నిమిత్తము | 13,93,59,047 | | 13,93,59,047 | | 13,93,59,047 |
| 18) యం.పి.కేశినేని నాని ఫండ్స్ (MP Grant K.Nani) | 11,57,481 | | 11,57,481 | | 11,57,481 |
| 19) హడ్కో సి.యస్.ఆర్. ఫండ్ (HUDCO CSR ) | 23,68,878 | | 23,68,878 | | 23,68,878 |
| 20) బి.పి.యస్.అక్కౌంట్ (BP Account) | 52,24,93,962 | | 52,24,93,962 | | 52,24,93,962 |
| 21) యన్.యు.హెచ్.యం. (NUHM) | 13,05,582 | | 13,05,582 | | 13,05,582 |
| 22) స్వఛ్చాంధ్ర ఫండ్స్ (Swatchandhra) | 1,40,06,219 | | 1,40,06,219 | | 1,40,06,219 |
| 23) కృష్ణా పుష్కరం- 2016 నిధులు(Krishna Pushkarams) | 7,28,395 | | 7,28,395 | | 7,28,395 |
| 24) మహిళా పార్లమెంట్ సదస్సు 2017 నిర్వహణ కొరకు | 32,524 | | 32,524 | | 32,524 |
| 25) 12వ ఆర్థిక సంఘం నిధులు - డంపింగ్ యార్డు స్థలము కొరకు | 8,82,09,280 | | 8,82,09,280 | | 8,82,09,280 |
| 26) షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 1,11,26,680 | | 1,11,26,680 | | 1,11,26,680 |
| 27) వీధి దీపాల తరలింపు నిమిత్తము మెట్రో నిధులు | 2,51,46,918 | | 2,51,46,918 | | 2,51,46,918 |

| ది.06-11-2017 నుండి ది.12-11-2017 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | |
|---|---|
| **జమలు** | మొత్తం రూ. |
| పన్నులు | 52,30,333 |
| ఇతర పన్నులు | 61,65,624 |
| మొత్తం రూ. | **1,13,95,957** |

| **ఖర్చులు** | మొత్తం రూ. |
|---|---|
| జీత భత్యములు చెల్లింపులు | 24,04,175 |
| ఇ ఎస్.ఐ చెల్లింపులు | 95,84,580 |
| ఇ పి.ఎఫ్ చెల్లింపులు | 24,71,707 |
| కాంట్రాక్ట్ వేతనములు | 1,17,578 |
| కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 81,09,756 |
| కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 1,06,53,138 |
| ఎ.పి.ఎస్.పి.డిసి.యల్. వారికి చెల్లింపులు | 1,97,805 |
| స్కూల్ కంటింజేంట్ బిల్లులు | 41,70,285 |
| అధికారుల వాహనముల అద్దె చెల్లింపులు | 1,23,190 |
| టెలిఫోను బిల్లులు | 26,832 |
| హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 27,49,183 |
| లీగల్ ఛార్జీలు | 1,30,000 |
| డోజర్ అద్దె ఛార్జీలు | 3,30,095 |
| వైట్ టిక్కెట్లు మరియు క్యాబ్ ఛార్జీల నిమిత్తము | 13,331 |
| గ్రీనరీ అభివృద్ధి కొరకు మొక్కలు సప్లయి నిమిత్తము | 13,29,605 |
| ఎరండ్ లీవు ఎన్‌క్యాష్‌మెంట్ చెల్లింపు | 46,181 |
| ఎన్.ఎఫ్ డి.బి అకౌంట్‌కు ట్రాన్స్ఫర్ నిమిత్తము | 19,72,719 |
| లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ కొనుగోలు | 6,02,400 |
| ఛిల్డ్రన్స్ డే సంబరాలు కొరకు అడ్వాన్స్ | 2,50,000 |
| అకౌంట్స్ కన్సల్‌టెంట్‌కు రెమ్యూనరేషన్ | 52,500 |
| టెండరు పబ్లికేషన్ ఛార్జీలు | 9,45,016 |
| డ్వాక్వా మరియు సి.యం.ఇ.వై. వర్కర్ల స్ట్రైక్ పిరియడ్ నందు ట్రాక్టర్లు సప్లయి చేసినందులకు | 40,986 |
| మొత్తం రూ. | **4,63,21,062** |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యాక్టు లోని సెక్షన్ 193 ననుసరించి  డి.13-11-2017 నుండి డి.19-11-2017 వ తేదితో ముగియు వారాంతపు జమా ఖర్చు వివరములు

| వివరములు | డి.13-11-2017 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | డి.19-11-2017 నాటికి అంత్యనిల్వలు |
|---|---|---|---|---|---|
| | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) |
| **1) జనరల్ ఫండ్స్** | | | | | |
| a) జనరల్ ఫండ్స్ - | 2,41,22,525 | **4,10,38,438** | 6,51,60,963 | **2,83,46,072** | 3,68,14,891 |
| b) పి.యఫ్ అక్కౌంటు (PF Account) | 8,94,21,273 | 78,06,613 | 9,72,27,886 | 36,27,000 | 9,36,00,886 |
| 2) 13వ ఆర్ధిక సంఘము (13th Finance) | 3,03,80,683 | | 3,03,80,683 | | 3,03,80,683 |
| 3) 14వ ఆర్ధిక సంఘము (14th Finance) | 109,98,16,081 | | 109,98,16,081 | | 109,98,16,081 |
| **4) ఇతర ఫండ్స్** | | | | | |
| 1) జక్కంపూడి లే అవుట్ (Jakkampudi layout) | 90,021 | | 90,021 | | 90,021 |
| 2) జె.యన్.యన్.యు.ఆర్.యం. (JNNURM) | 54,90,501 | 10,00,000 | 64,90,501 | 10,21,215 | 54,69,286 |
| 3) యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P Grants) | 5,00,925 | | 5,00,925 | | 5,00,925 |
| 4) ఎస్.జె.ఎస్.ఆర్.వై. ఫండ్స్ (SJSRY) | 2,97,39,313 | | 2,97,39,313 | | 2,97,39,313 |
| 5) రే (RAY) | 1,61,88,565 | | 1,61,88,565 | | 1,61,88,565 |
| 6) ఎ సి డి పి/ఎస్.డి.ఎఫ్ (ACDP / SDF) | 54,97,407 | 6,90,169 | 61,87,576 | 6,90,169 | 54,97,407 |
| 7) రోడ్డు గ్రాంట్ (Road Grant) | 3,39,20,338 | | 3,39,20,338 | | 3,39,20,338 |
| 8) స్టేట్ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) | 2,45,17,791 | 2,00,00,000 | 4,45,17,791 | | 4,45,17,791 |
| 9) లబ్దిదారుల వాటా (జెఎన్ఎన్యుఆర్యం) (JNNURM) | 4,03,34,268 | 12,32,000 | 4,15,66,268 | 10,00,000 | 4,05,66,268 |
| 10) జాతీయ పట్టణ జీవనోపాది పధకము(NULM) | 1,21,34,411 | | 1,21,34,411 | | 1,21,34,411 |
| 11) జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 3,16,809 | | 3,16,809 | | 3,16,809 |

| విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యాక్టు లోని సెక్షన్ 193 ననుసరించి ది 13-11-2017 నుండి 19-11-2017 వ తేదితో ముగియు వారాంతపు జమా ఖర్చు వివరములు | | | | | |
|---|---|---|---|---|---|
| వివరములు | ది.13-11-2017 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | ది.19-11-2017 నాటికి అంత్యనిల్వలు |
| | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) |
| 12) సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | | 31,313 | | 31,313 |
| 13) ఉడా కాలనీ పనులు (UDA Colony Works) | 12,27,000 | | 12,27,000 | | 12,27,000 |
| 14) ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 5,78,39,761 | | 5,78,39,761 | | 5,78,39,761 |
| 15) సి.ఆర్.డి.ఎ. ఫండ్స్ (CRDA Funds) | 1,38,84,603 | | 1,38,84,603 | 17,75,716 | 1,21,08,887 |
| 16) కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్టపరిహారము | 86,26,795 | | 86,26,795 | | 86,26,795 |
| 17) కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్సు మరియు జంక్షన్‌ల అభివృద్ధి నిమిత్తము | 13,93,59,047 | | 13,93,59,047 | | 13,93,59,047 |
| 18) యం.పి.కేశినేని నాని ఫండ్స్ (MP Grant K.Nani) | 11,57,481 | | 11,57,481 | | 11,57,481 |
| 19) హడ్కో సి.యస్.ఆర్. ఫండ్ (HUDCO CSR ) | 23,68,878 | | 23,68,878 | | 23,68,878 |
| 20) బి.పి.యస్.అక్కౌంట్ (BP Account) | 52,24,93,962 | | 52,24,93,962 | 1,20,29,347 | 51,04,64,615 |
| 21) యన్.యు.హెచ్.యం. (NUHM) | 13,05,582 | | 13,05,582 | | 13,05,582 |
| 22) స్వఛ్ఛాంధ్ర ఫండ్స్ (Swatchandhra) | 1,40,06,219 | | 1,40,06,219 | 44,880 | 1,39,61,339 |
| 23) కృష్ణా పుష్కరం- 2016 నిధులు(Krishna Pushkarams) | 7,28,395 | | 7,28,395 | | 7,28,395 |
| 24) మహిళా పార్లమెంట్ సదస్సు 2017 నిర్వహణ కొరకు | 32,524 | | 32,524 | | 32,524 |
| 25) 12వ ఆర్ధిక సంఘం నిధులు - డంపింగ్ యార్డు స్థలము కొరకు | 8,82,09,280 | | 8,82,09,280 | | 8,82,09,280 |
| 26) షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 1,11,26,680 | | 1,11,26,680 | 18,31,052 | 92,95,628 |
| 27) వీధి దీపాల తరలింపు నిమిత్తము మెట్రో నిధులు | 2,51,46,918 | | 2,51,46,918 | | 2,51,46,918 |

| ది.13-11-2017 నుండి ది.19-11-2017 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | |
|---|---|
| **జమలు** | మొత్తం రూ. |
| పన్నులు | 3,50,12,572 |
| ఇతర పన్నులు | 60,25,866 |
| మొత్తం రూ. | **4,10,38,438** |
| | |
| **ఖర్చులు** | |
| | |
| జీత భత్యములు చెల్లింపులు | 22,63,976 |
| ఇ ఎస్.ఐ చెల్లింపులు | 52,48,567 |
| ఇ పి.ఎఫ్ చెల్లింపులు | 25,48,297 |
| కాంట్రాక్ట్ వేతనములు | 1,70,364 |
| కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 14,84,873 |
| కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 31,49,780 |
| స్కూల్ కంటింజేంట్ వేతనములు చెల్లింపులు | 5,60,322 |
| వెహికల్ డిపో 'సీ' బిల్లులు | 19,58,606 |
| హార్టికల్చర్ సెక్షన్ 'సీ' బిల్లులు | 9,23,453 |
| హెల్త్ సెక్షన్ 'సీ' బిల్లులు | 1,79,328 |
| యు.సి.డి సెక్షన్ 'సీ' బిల్లులు | 2,70,808 |
| ఎస్టేట్ సెక్షన్ 'సీ' బిల్లులు | 37,000 |
| అదనపు కమీషనర్ ( ప్రాజెక్ట్) సెక్షన్ 'సీ' బిల్లులు | 22,00,000 |
| అధికారుల వాహనముల అద్దె చెల్లింపులు | 8,67,351 |
| స్టేషనరీ మరియు ప్రింటింగు | 10,000 |
| లీగల్ ఛార్జీలు | 2,23,942 |
| పెట్రోలు కొనుగోలు | 4,20,170 |
| ఉద్యోగుల / అధికారుల మెడికల్ రీయింబర్స్మెంట్ | 76,364 |
| టి.ఎ బిల్లులు | 6,579 |
| సీనరేజ్ ఛార్జీలు | 2,00,000 |
| రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లింపులు | 1,11,634 |
| వెహికల్ రిపేరు మరియు స్పేర్ పార్ట్స్ | 2,60,617 |
| 'షీ' ఆటోలకు చెల్లింపు | 3,06,000 |
| ఇన్కంటాక్స్ చెల్లింపులు | 4,33,222 |
| లూబ్రికెంట్ ఆయిల్ కొనుగోలు | 8,75,131 |
| హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 35,59,688 |
| మొత్తం రూ. | **2,83,46,072** |

సం./- ఇ.అశోక్ మౌర్య,
ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ ,
నగరపాలక సంస్థ, విజయవాడ.

// నకలు //

సెక్రటరీ,
నగరపాలక సంస్థ, విజయవాడ.

ఎజెండాలోని 21/390వ అంశమునకు అనుబంధము:-

విజయవాడ నగరపాలక సంస్థ వౌచ్.యం.సి.యాక్టు లోని సెక్షన్ 193 ననుసరించి ది 20-11-2017 నుండి ది.26-11-2017వ తేదితో ముగియు వారాంతపు జమా ఖర్చు వివరములు

| వివరములు | ది.20-11-2017 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | ది.26-11-2017 నాటికి అంత్యనిల్వలు |
|---|---|---|---|---|---|
| | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) |
| **1) జనరల్ ఫండ్స్** | | | | | |
| a) జనరల్ ఫండ్స్ - | 3,68,14,891 | **3,87,35,070** | 7,55,49,961 | **4,96,77,553** | 2,58,72,408 |
| b) పి.యఫ్ అక్కౌంటు (PF Account) | 9,36,00,886 | | 9,36,00,886 | | 9,36,00,886 |
| 2) 13వ ఆర్థిక సంఘము (13th Finance) | 3,03,80,683 | | 3,03,80,683 | | 3,03,80,683 |
| 3) 14వ ఆర్థిక సంఘము (14th Finance) | 109,98,16,081 | | 109,98,16,081 | | 109,98,16,081 |
| **4) ఇతర ఫండ్సు** | | | | | |
| 1) జక్కంపూడి లే అవుట్ (Jakkampudi layout) | 90,021 | | 90,021 | | 90,021 |
| 2) జె.యన్.యన్.యు.ఆర్.యం. (JNNURM) | 54,69,286 | 10,00,000 | 64,69,286 | 28,14,380 | 36,54,906 |
| 3) యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P Grants) | 5,00,925 | | 5,00,925 | | 5,00,925 |
| 4) ఎస్.జె.ఎస్.ఆర్ వై. ఫండ్స్ (SJSRY) | 2,97,39,313 | | 2,97,39,313 | | 2,97,39,313 |
| 5) రే (RAY) | 1,61,88,565 | | 1,61,88,565 | | 1,61,88,565 |
| 6) ఎ సి డి పి/ఎస్.డి.ఎఫ్ (ACDP / SDF) | 54,97,407 | | 54,97,407 | | 54,97,407 |
| 7) రోడ్లు గ్రాంట్ (Road Grant) | 3,39,20,338 | | 3,39,20,338 | | 3,39,20,338 |
| 8) స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) | 4,45,17,791 | | 4,45,17,791 | | 4,45,17,791 |
| 9) లబ్దిదారుల వాటా (జెఎన్ఎన్యుఆర్యం) (JNNURM) | 4,05,66,268 | 10,87,000 | 4,16,53,268 | 38,67,444 | 3,77,85,824 |
| 10) జాతీయపట్టణ జీవనోపాది పధకము(NULM) | 1,21,34,411 | | 1,21,34,411 | 16,00,000 | 1,05,34,411 |
| 11) జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 3,16,809 | 19,62,719 | 22,79,528 | 14,31,528 | 8,48,000 |

**విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యాక్టు లోని సెక్షన్ 193 ననుసరించి ది 20-11-2017 నుండి 26-11-2017 వ తేదితో ముగియు వారాంతపు జమా ఖర్చు వివరములు**

| వివరములు | 20-11-2017 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | 26-11-2017 నాటికి అంత్యనిల్వలు |
|---|---|---|---|---|---|
| | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) |
| 12) సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | | 31,313 | | 31,313 |
| 13) ఉడా కాలనీ పనులు (UDA Colony Works) | 12,27,000 | | 12,27,000 | | 12,27,000 |
| 14) ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 5,78,39,761 | | 5,78,39,761 | | 5,78,39,761 |
| 15) సి.ఆర్.డి.ఎ. ఫండ్స్ (CRDA Funds) | 1,21,08,887 | | 1,21,08,887 | | 1,21,08,887 |
| 16) కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములోనష్టపోయిన వారికి నష్టపరిహారము | 86,26,795 | | 86,26,795 | | 86,26,795 |
| 17) కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్‌ల అభివృద్ధి నిమిత్తము | 13,93,59,047 | | 13,93,59,047 | | 13,93,59,047 |
| 18) యం.పి.కేశినేని నాని ఫండ్స్ (MP Grant K.Nani) | 11,57,481 | | 11,57,481 | | 11,57,481 |
| 19) హడ్కో సి. యస్.ఆర్. ఫండ్ (HUDCO CSR ) | 23,68,878 | | 23,68,878 | | 23,68,878 |
| 20) బి.పి.యస్.అక్కౌంట్ (BP Account) | 51,04,64,615 | | 51,04,64,615 | | 51,04,64,615 |
| 21) యన్.యు.హెచ్.యం. (NUHM) | 13,05,582 | | 13,05,582 | | 13,05,582 |
| 22) స్వఛ్చాంధ్ర ఫండ్స్ (Swatchandhra) | 1,39,61,339 | | 1,39,61,339 | | 1,39,61,339 |
| 23) కృష్ణా పుష్కరం- 2016 నిధులు(Krishna Pushkarams) | 7,28,395 | | 7,28,395 | | 7,28,395 |
| 24) మహిళా పార్లమెంట్ సదస్సు 2017 నిర్వహణ కొరకు | 32,524 | | 32,524 | | 32,524 |
| 25) 12 వ ఆర్థిక సంఘం నిధులు - డంపింగ్ యార్డు స్థలము కొరకు | 8,82,09,280 | | 8,82,09,280 | | 8,82,09,280 |
| 26) షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 92,95,628 | | 92,95,628 | 6,99,406 | 85,96,222 |
| 27) వీధి దీపాల తరలింపు నిమిత్తము మెట్రో నిధులు | 2,51,46,918 | | 2,51,46,918 | | 2,51,46,918 |

| <u>ది.20-11-2017 నుండి ది.26-11-2017 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక</u> | |
|---|---|
| <u>జమలు</u> | మొత్తం రూ. |
| పన్నులు | 3,47,28,527 |
| ఇతర పన్నులు | 40,06,543 |
| మొత్తం రూ. | **3,87,35,070** |
| | |
| <u>ఖర్చులు</u> | |
| జీత భత్యములు చెల్లింపులు | 1,03,482 |
| కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 2,23,141 |
| కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 1,24,411 |
| అధికారుల వాహనముల అద్దె చెల్లింపులు | 1,07,273 |
| టెండరు నోటిఫికేషన్ / ప్రకటనల ఛార్జీలు | 5,00,000 |
| కౌన్సిల్ మీటింగ్ నందు ఫుడ్ సప్లయి చేసినందులకు | 1,08,890 |
| ఎక్సెల్ డంపింగ్ యార్డు వద్ద ఉపయోగించిన ప్రొక్లయినర్ అద్దెలో బ్యాలెన్సు చెల్లింపు | 16,079 |
| హడ్కో వారికి ఋణ వాయిదా చెల్లింపు | 4,73,11,350 |
| బాలల దినోత్సమునకు వినియోగించిన 38 బస్సులకు అద్దె చెల్లింపు | 1,14,000 |
| పాతపాడు డంపింగ్ యార్డ్ వద్ద ప్రొక్లయినర్ అద్దెలోబ్యాలెన్సు చెల్లింపు | 59,510 |
| నగరములో సంచరించుచున్న ఆవులను ఆవుల షేడ్‌కు తరలించుటకు రవాణా మరియు ర్యాంపు నిర్మాణము కొరకు | 44,000 |
| వీధి కుక్కలకు సంతాన నిరోధక శస్త్ర చికిత్స మరియు టీకాలు వేయించుటకు | 5,05,432 |
| స్కూల్ యూనిఫామ్ సప్లయి చేసినందులకు | 1,95,775 |
| పుష్పగుచ్ఛముల కొనుగోలు మరియు వి.ఐ.పి విజిట్లకు ఫలహారములు సప్లయి చేసినందులకు | 9,210 |
| ఎ.ఇ -V & VI సెక్షన్ల పరిధిలో మ్యూరల్ ఆర్ట్సు డెకరేటివ్ థీమ్ పెయింట్స్ వేయించుటకు అడ్వాన్సు | 2,00,000 |
| ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారు జపాన్ దేశమునకు వెళ్లుటకు ప్రయాణపు ఖర్చులకు గాను అడ్వాన్సు | 55,000 |
| మొత్తం రూ. | **4,96,77,553** |

సం./- ఇ.అశోక్ మౌర్య,
ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ ,
నగరపాలక సంస్థ, విజయవాడ.

// నకలు //

సెక్రటరీ,
నగరపాలక సంస్థ, విజయవాడ.